# మనం





## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 14 । జూన్ । 2026 పేజీలు: 6






## కాళకూట విషాన్ని కక్కుతున్న

# పరిశ్రమ

### సమీప ఐదు గ్రామాల ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

2

అభివృద్ధి పేరిట వెలుస్తున్న కొన్ని పరిశ్రమలు మానవ మనుగడకే ముప్పుగా మారుతున్నాయి. కాచాపూర్ పెద్దమల్లారెడ్డి, కంచర్ల, భిక్నూర్, బస్వాపూర్ గ్రామాల శివార్లలో వెలసిన ఒక పరిశ్రమ ప్రస్తుతం స్థానిక ప్రజల పాలిట యమపాశంగా మారింది. లాభాల వేటలో పడి ఆ పరిశ్రమ యథేచ్ఛగా కాళకూట విషాన్ని కక్కుతోంది. రాబోయే తరాలకు జీవన విధానాన్ని కాకుండా, చావు ముప్పును కానుకగా ఇచ్చేలా ఈ పరిశ్రమ తీరు ఉందంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



2

## బిడ్డకు దడదడ.. తల్లికి విడుదల..!

వేసవి సెలవులు ముగియడంతో రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఇంటి వద్దే గడిపిన చిన్నారులు మళ్లీ బడిబాట పట్టాల్సి రావడంతో కొందరిలో ఉత్సాహం కనిపిస్తుండగా, మరికొందరిలో మాత్రం ఆందోళన నెలకొంది. కొత్త తరగతులు, కొత్త ఉపాధ్యాయులు, కొత్త స్నేహితుల ఆలోచనతో పిల్లలు కొంత దడదడగా ఉన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే

# జొన్నలు విక్రయించాలి

- సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి

2



# కాళకూట విషాన్ని కక్కుతున్న పరిశ్రమ

**సమీప ఐదు గ్రామాల ప్రజల ప్రాణాలతో చెలగాటం..!**

భిక్కనూర్, జూన్ 13 ( మనం న్యూస్ ): అభివృద్ధి పేరిట వెలుస్తున్న కొన్ని పరిశ్రమలు మానవ మనుగడకే ముప్పుగా మారుతున్నాయి. కాచాపూర్ పెద్దమల్లారెడ్డి, కంచర్ల, భిక్నూర్, బస్వాపూర్ గ్రామాల శివార్లలో వెలసిన ఒక పరిశ్రమ ప్రస్తుతం స్థానిక ప్రజల పాలిట యమపాశంగా మారింది. లాభాల వేటలో పడి ఆ పరిశ్రమ యథేచ్ఛగా కాళకూట విషాన్ని కక్కుతోంది. రాబోయే తరాలకు జీవన విధానాన్ని కాకుండా, చావు ముప్పును కానుకగా ఇచ్చేలా ఈ పరిశ్రమ తీరు ఉందంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**ఫ్యాక్టరీ లోపల ప్రమాదాలు.. మూడో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు..!**

ఈ పరిశ్రమ ఆగడాలు కేవలం బయట పర్యావరణాన్ని నాశనం చేయడంతోనే ఆగడం లేదు. ఫ్యాక్టరీ లోపల తరచూ జరుగుతున్న రసాయన ప్రమాదాలు, కార్మికుల ఆరోగ్య భద్రతా లోపాలను యాజమాన్యం అత్యంత చాకచక్యంగా నొక్కిపెడుతోంది. లోపల ఏ ప్రమాదం జరిగినా, ఏ కార్మికుడు అస్వస్థతకు గురైనా ఆ విషయం మూడో కంటికి తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. కనీసం స్థానిక ప్రజలకు గానీ, పత్రికా ప్రతినిధులకు గానీ ఎలాంటి సమాచారం బయటకు రాకుండా పక్కా ప్రణాళికతో గోడలు దాటకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యాజమాన్యం తీసుకుంటున్న ఈ ముందస్తు 'జాగ్రత్తలు' లోపల జరుగుతున్న భయంకరమైన వాస్తవాలకు, నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. ఏ క్షణంలో ఏ పెద్ద ప్రమాదం ముంచుకొస్తుందోనని లోపల పనిచేసే కార్మికులు, బయట ఉన్న ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు.

**విషతుల్యమైన పంచభూతాలు. కళ్లముందే కఠోర వాస్తవం**



నిన్నటివరకు స్వచ్ఛంగా ఉన్న గాలి, తీపిగా ఉన్న భూగర్భ జలాలు నేడు పూర్తిగా విషపూరితంగా మారాయి. సదరు పరిశ్రమ నుండి వెలువడుతున్న రసాయన వ్యర్థాలు భూమిలోకి చేరడంతో, బావులు, బోరుబావుల్లోని నీరు రంగు మారి భయంకరమైన రసాయన వాసన వస్తోంది. ఈ నీటిని వాడటం వల్ల చర్మ వ్యాధులు, అంతర్గత అవయవాల దెబ్బతినడం వంటి భయంకరమైన రోగాల బారిన ప్రజలు పడుతున్నారు. కేవలం నీరే కాదు, ఈ పరిశ్రమ వదులుతున్న పొగ వల్ల గాలి కూడా పూర్తిగా కలుషితమై శ్వాస తీసుకోవడం నరకంగా మారింది.

**నట్టేట ముంచుతున్న ప్రజాప్రతినిధులు.. ఏమి చేయాలో తోచని స్థితిలో ప్రజలు!**

ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నా, ఇక్కడి ప్రజాప్రతినిధులు మాత్రం మొద్దునిద్ర నటిస్తున్నారు. కళ్లముందే పర్యావరణం నాశనమవుతున్నా, పరిశ్రమ లోపల ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకుండా, పరిశ్రమల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ నమ్మిన ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగి విసిగిపోయిన ప్రజలు ఇప్పుడు ఎవరికి చెప్పుకోవాలో, ఏం చేయాలో తోచని తీవ్ర నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**ముందు తరాలు క్షమించవు. పర్యావరణ నిపుణుల హెచ్చరిక**

'ఇప్పుడు జరుగుతున్న పర్యావరణ విధ్వంసం, నిజాలను దాచిపెడుతున్న యాజమాన్యాల తీరు చాపకింద నీరులాంటిది. నేడు భూమిని, నీటిని కలుషితం చేస్తూ పోతే, రేపు రాబోయే తరాలకు మనం బంజరు భూములను, రోగాల మయమైన వాతావరణాన్ని మాత్రమే ఇవ్వగలం. ఇది ముందు తరాలు క్షమించరాని తప్పు.'

- పర్యావరణ నిపుణులు

**జనాల్లో మార్పు రావాలి.. పోరాటమే శరణ్యం!**

ప్రజలారా, మేల్కొనండి! మన మౌనం, పరిశ్రమల యాజమాన్యం దాస్తున్న నిజాలు మన పిల్లల భవిష్యత్తును చిదిమేస్తున్నాయి. రాజకీయ నాయకుల హామీలను, తాత్కాలిక ప్రయోజనాలను నమ్మి మన ప్రాణాలను పణంగా పెట్టవద్దు. స్వచ్ఛమైన గాలి, నీరు, భద్రత మన హక్కు. 18 గ్రామాల ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి, ఈ పర్యావరణ కాలుష్యానికి, యాజమాన్యం దగాకోరుతనానికి వ్యతిరేకంగా గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మన ఊరిని, మన భూమిని, మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడానికి మనమే పోరాడాలి.

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి మరియు కార్మిక శాఖ అధికారులు స్పందించి, తక్షణమే సదరు పరిశ్రమ లోపల తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# బిడ్డకు దడదడ.. తల్లికి విడుదల..!



మెండోరా, జూన్ 13 (మనం న్యూస్): వేసవి సెలవులు ముగియడంతో రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఇంటి వద్దే గడిపిన చిన్నారులు మళ్లీ బడిబాట పట్టాల్సి రావడంతో కొందరిలో ఉత్సాహం కనిపిస్తుండగా, మరికొందరిలో మాత్రం ఆందోళన నెలకొంది. కొత్త తరగతులు, కొత్త ఉపాధ్యాయులు, కొత్త స్నేహితుల ఆలోచనతో పిల్లలు కొంత దడదడగా ఉన్నారు.

మరోవైపు, ఇన్ని రోజులుగా ఇంట్లో పిల్లలతో గడిపిన తల్లులు మాత్రం ఊపిరి పీల్చుకుంటున్నారు. సెలవుల సమయంలో పిల్లల అల్లరి, ఆటలు, టీవీ, మొబైల్ కోసం చేసే గొడవలు, తినిపించడం, బయటకు వెళ్లకుండా చూసుకోవడం వంటి బాధ్యతలతో తల్లులు బిజీగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లల వెంట తిరుగుతూ అలసిపోయిన తల్లులకు ఇప్పుడు కొంత ఉపశమనం లభించనుంది.

గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 'పిల్లలు ఇంట్లో ఉంటే ఆనందమే కానీ వారిని రోజంతా చూసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. ఇప్పుడు స్కూల్ మొదలవుతుండటంతో కొంత సమయం మాకు కూడా దొరుకుతుంది' అని పలువురు తల్లులు చెబుతున్నారు. అయితే పిల్లలు మాత్రం సెలవుల మధుర జ్ఞాపకాలను వదిలి మళ్లీ పుస్తకాల ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు మానసికంగా సిద్ధమవుతున్నారు. కొత్త బ్యాగులు, యూనిఫాంలు, పుస్తకాలతో బడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న చిన్నారుల్లో ఉత్సాహం, భయం రెండూ కలగలిసిన భావాలు కనిపిస్తున్నాయి.


మొత్తానికి, 'బిడ్డకు దడదడ.. తల్లికి విడుదల' అన్నట్లుగా పాఠశాలల పునఃప్రారంభం పిల్లలకు కొత్త విద్యా సంవత్సర ఆరంభం కాగా, తల్లులకు మాత్రం కొంత విశ్రాంతి కలిగించే సందర్భంగా మారింది.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే జొన్నలు విక్రయించాలి

**- సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి**



నాగిరెడ్డిపేట్, జూన్ 13 (మనం న్యూస్): మండలంలోని మెల్లకుంట తండాలో తాండూర్ కిచ్చన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ జొన్నలను విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం క్వింటాల్కు రూ.3,699 మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక లాభాలు పొందాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నాణ్యమైన జొన్నలను కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, గ్రామ సర్పంచ్ బాల్య నాయక్, ఉప సర్పంచ్ రామావత్ వసురాం, మాజీ సర్పంచ్ కేష్ని వసురాం, సొసైటీ ఉపాధ్యక్షుడు మిద్దె బాబురావు, వర్మా నాయక్, వార్డు సభ్యులు అంగోత్ రమేష్, లకావత్ వాసురాం, హనుమ నాయక్, కిషన్ నాయక్, బన్సీ, రవీందర్ రెడ్డి, సీఈవో మురళి, వివిధ గ్రామాల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వారంలో 64 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**- రూ.5.50 లక్షల జరిమానా.. 9 మందికి జైలు శిక్ష.**

నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. గడిచిన వారం రోజుల వ్యవధిలో కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో 64 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఇన్చార్జి పోలీస్ కమిషనర్, కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వెల్లడించారు.

జూన్ 8 నుంచి 12 వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లు మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 64 మందిని పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టుల్లో హాజరుపరచగా, 9 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించడంతో పాటు మిగిలిన వారిపై మొత్తం రూ.5.50 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్సు ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రమాదానికి కారణమైనట్లయితే బీమా ప్రయోజనాలు లభించవని పేర్కొన్నారు. మైనర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే మైనర్తో పాటు వాహన యజమానిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకసారి కంటే ఎక్కువసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మోటారు వాహనాల చట్టం-1988కు 2019లో చేసిన సవరణల ప్రకారం మొదటిసారి డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వారికి రూ.10 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. రెండోసారి పట్టుబడితే రూ.15 వేల జరిమానాతో పాటు మరింత కఠిన శిక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**- రాష్ట్ర రైతు చైర్మన్ గడుగు గంగాధర్ చేతుల మీదుగా అభినందనలు.**

**- మాల మహానాడు ఆధ్వర్యంలో పదవ తరగతి ఉత్తీర్ణులకు సన్మాన కార్యక్రమం.**

రెంజల్, జూన్ 13 (మనం న్యూస్): మాల మహానాడు ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిజామాబాద్ నగరంలోని సుభాష్నగర్లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రైతు చైర్మన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గడుగు గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యారంగంలో మరింత ప్రతిభ కనబరచాలని రాష్ట్ర రైతు చైర్మన్ గడుగు గంగాధర్ సూచించారు. సమాజ అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన బేగరి లహరి తదితర విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాల విద్యార్థులు, మాల మహానాడు నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# సిరికొండ మోడల్ స్కూల్లో అతిథి ఉపాధ్యాయుల నియామకం

**- బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులకు దరఖాస్తుల ఆహ్వానం.**



నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్):సిరికొండలోని పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయుల (హవర్లీ బేస్డ్ టీచర్స్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టుల బోధన కోసం ఈ నియామకాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు 9వ, 10వ తరగతులతో పాటు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు బోధించాల్సి ఉంటుంది.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) పూర్తి చేసి, అదే సబ్జెక్టు మెథడాలజీతో బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఎంపికైన వారికి ప్రతి గంటకు రూ.182 చొప్పున, పనిదినాల ఆధారంగా నెలకు గరిష్టంగా రూ.18,200 వరకు గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోపు సిరికొండ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సమర్పించవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో డెమో నిర్వహించి ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాలప్రధానోపాధ్యాయులను 9490771237 నంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి సూచించారు.



# నూతన ఎస్ఐ గంగాధర్కు ఘన సన్మానం

**- సర్పంచ్ ఈరబోయిన మల్లేష్ అభినందనలు...**

**- రెంజల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్కు ఘన స్వాగతం.**

రెంజల్, జూన్ 13 (మనం న్యూస్): రెంజల్ మండల కేంద్రానికి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్ను కూనేపల్లి గ్రామ సర్పంచ్ ఈరబోయిన మల్లేష్, ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగాధర్కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలను స్వీకరించిన ఎస్ఐ గంగాధర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పోలీసు శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈరబోయిన మల్లేష్ మాట్లాడుతూ., నూతన ఎస్ఐ గంగాధర్ నాయకత్వంలో మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధగోని శ్రీనివాస్ గౌడ్, శివా తదితరులు పాల్గొని ఎస్ఐ గంగాధర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి...

రుద్రూర్, జూన్ 13 (మనం న్యూస్) : రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన సట్టి సాయిలు (50) రుద్రూర్ గ్రామ చెరువులో శనివారం చేపలు పట్టేందుకు వెళ్లి చేపల వల కాళ్ళకు చుట్టుకుని ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నిజాంసాగర్, జూన్ 13 (మనం న్యూస్ ): నిజాంసాగర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని అంజనాద్రి వద్ద రోడ్డు ప్రమాదం ఆరేడు గ్రామానికి చెందిన గవ్వల సంగయ్య మరియు మరొక మహిళకు బొలెరో వాహనం ఢీకొని తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

రుద్రూర్, జూన్ 13 (మనం న్యూస్ ) : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శనివారం ఏఎస్ఐ రేణుక ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణపై పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగిన పరిస్థితుల్లో భయాందోళనలకు గురికాకుండా వెంటనే రెగ్యులేటర్ను ఆఫ్ చేయాలని, సాధ్యమైనంత వరకు తడి గుడ్డతో సిలిండర్ను కప్పి మంటలను అదుపులోకి తీసుకురావాలని తెలిపారు. మంటలు అధికంగా ఉన్నట్లయితే వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిచ్పల్లి రైల్వే స్టేషన్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

**- ప్రయాణికులు, సిబ్బందికి భద్రతా సూచనలు**





నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్):' అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై డిచ్పల్లి రైల్వే స్టేషన్లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ ఆధ్వర్యంలో, ఇందల్వాయి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సహకారంతో చేపట్టారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బంది ప్రదర్శన ద్వారా వివరించారు. రైల్వే స్టేషన్ సిబ్బంది, ప్రయాణికులకు అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన పలు సూచనలు అందించడంతో పాటు, భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, రైల్వే సిబ్బంది, ఇందల్వాయి ఫైర్ స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



మెర్లాడ్, జూన్ 13(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కార్యకర్త చూడాలని ఎర్గట్ల మండల అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. మండల కేంద్రములోని ఎర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మొదటగా నూతన ఎర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శివన్నోల్ల శివకుమార్ ఎన్నికైనందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సన్మానం చేసి అభినందించి నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎంపిక గురించి చర్చించారు. ఈ సందర్భంగా శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ., కాంగ్రెస్ పార్టీలో పని చేసినవారిలో కొంత మందిని పార్టీ పదవులు మరి కొంత మందికి లోకల్లో నామినేటెడ్ పదవులు జరుగుతుందని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ సీఎం రేవంతన్న ప్రజాపాలన ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత మన పైన ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు 2034 సంవత్సరం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని దీనికి మనమంతా కలిసి కష్టపడి పని చేద్దామని అన్నారు. ఎరువుల యాప్ అనేది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశామని, ఎరువులను తయారు చేసేది, ధరలను నియంత్రించేది ఎరువులను రాష్ట్రాలకు పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే అని గుర్తుంచుకోవాలని, మన ఒక్క రాష్ట్రంలో కాదు ప్రక్కన యున్న రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మొన్ననే యాప్ ప్రారంభించినది. బిజెపి ఎంపీ రఘునందన్ చెప్పినట్లు ఎరువుల విషయం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, రాష్ట్రాలకు ఎరువులకు సంబంధం లేదని చెప్పారు. మన రాష్ట్రంలో రామగుండంలో యున్న కేంద్ర ప్రభుత్వం ఎరువుల ప్యాక్టరీ నుండి మన రాష్ట్రానికే వాడుకుంటే మనకు సరిపోతుంది కానీ కేంద్రం అన్ని రాష్ట్రాలకు ఇక్కడ నుండే సరఫరా చేస్తుంది. మన తెలంగాణ రాష్ట్రానికి కావాల్సినంత ఎరువులు డిమాండ్ బట్టి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించినా కానీ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు, ఎరువులు సరఫరా చేసేది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని మర్చిపోయి వీళ్ళు కూడా రాష్ట్ర ప్రభుత్వం పైన రాజకీయాలు చేస్తూ వినతి పత్రాలు ఇస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కూడా రైతులు ఎరువుల గురించి చెప్పులు, పట్టా పాసుబుక్ లు లైనులు పెట్టడంతో పాటు రైతులు పడ్డ బాధలు మర్చిపోయి విమర్శించటం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీలు వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఎరువుల కోటాను ఇప్పించే ఏర్పాట్లు చెయ్యాలని డిమాండ్ చేశారు. అదే విధముగా రైతాంగానికి ఇబ్బంది చేస్తున్న ఎరువుల యాప్ ను తీసివేసి పాత పద్ధతిలో ఎరువులు రైతులకు పంపిణీ చేసే విధముగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఎర్గట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అత్యధికముగా పాల్గొన్నారు.



## పూసల కులానికి డీఎన్టిగా అధికారిక గుర్తింపు

ఆర్మూర్, జూన్ 13 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పూసల సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న శుభవార్తను రాష్ట్ర ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేయడం ఆనందదాయకమని, గతంలో బీసీ-డీలో ఉన్న పూసల కులం బీసీ-ఏలోకి రావడం ఒక విజయమైతే, ఇప్పుడు డీనోటిఫైడ్ ట్రైబ్స్ (డి ఎన్ టీ ) జాబితాలో అధికారికంగా చోటు దక్కడం మరో చారిత్రాత్మక విజయంగా నిలిచింది. ఈ గుర్తింపు కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర డీఎన్టీ కమిషన్ బోర్డు కార్యదర్శి అప్పారావు కి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కి, అప్పటి బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పూసల కులం డీఎన్టీ కులమని ధృవీకరిస్తూ కేంద్రానికి పంపిన నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తింపు ప్రకటించింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎన్టీ కులాల జాబితాలో పూసల కులం ఉండటం ప్రతి పూసల బిడ్డకు గర్వకారణం. త్వరలోనే డీఎన్టీ సర్టిఫికెట్లు కూడా జారీ చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించడం మరింత సంతోషకరమని, ఈ విజయానికి తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం, పూసల చైతన్య వేదిక, తెలంగాణ యువజన సంఘం, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కుల పెద్దలు, మహిళలు, యువత మరియు ప్రతి పూసల బంధువు అందించిన సహకారం అమూల్యం. వారి సేవలు మరువలేనివని తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం సాధించిన ఈ విజయం పూసల సమాజం ఐక్యతకు, పట్టుదలకు నిదర్శనం అని జిల్లా అధ్యక్షులు రంగన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో మధు బాబు, వినోద్ కుమార్,నరేష్, రవి, రమణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.






## ట్రిపుల్ ఐటీలో సత్యశోధక్ విద్యార్థిని శ్రీనిధికి సీటు

**- పాఠశాలలో ఘన సన్మానం..**

**అభినందించిన చైర్మన్ రావుట్ల నర్సయ్య.**

నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్): రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) బాసర ట్రిపుల్ ఐటీలో సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని కె. శ్రీనిధి ప్రవేశం పొందినట్లు సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య తెలిపారు. ఇటీవల విడుదలైన రెండో విడత సి ఎ పి (చిల్డ్రన్ ఆఫ్ ఆర్మీ డ్ పర్సనల్ ) ప్రవేశాల జాబితాలో శ్రీనిధి ఎంపిక కావడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పదో తరగతిలో 576 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచిన శ్రీనిధి తన ప్రతిభతో ట్రిపుల్ ఐటీ సీటును సాధించడం విశేషమన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో శ్రీనిధిని ప్రత్యేక జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ., విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. శ్రీనిధి భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గీత, సంజీవ్, ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొని శ్రీనిధికి శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి

# రూ.5 లక్షల ఎల్వోసీ అందజేత

**– మాజీ సర్పంచ్ శ్రీధర్ కుటుంబానికి రూ.5 లక్షల ఎల్వోసీ అందజేత.**



నిజాంసాగర్, జూన్ 13( మనం న్యూస్): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీధర్ కుమార్తె గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి, ఈ విషయాన్ని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అచ్చంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ కు రూ.5 లక్షల ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ., ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఎల్వోసీ మంజూరు చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు శ్రీధర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై భుజంగారి భాస్కర్ రెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, అచ్చంపేట గ్రామ సర్పంచ్ సంకు లక్ష్మయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని కుటుంబానికి పరామర్శ

నిజాంసాగర్ ,జూన్ 13 ( మనం న్యూస్ ): నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కయ్యుం వీరరెడ్డి కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వీరరెడ్డి మరియు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుమారుడి మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని మృతుడికి నివాళులర్పించారు.



## పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తాం

**– నూతన కమిటీ సభ్యులు**

నాగిరెడ్డిపేట్, జూన్ 13 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణ లక్ష్యంగా నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నూతన కమిటీని నియమించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సూచనల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నూతన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పార్టీకి, ప్రజలకు మధ్య సమన్వయ వేదికగా పనిచేయాలని సభ్యులకు సూచించినట్లు చెప్పారు.పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో కార్యకర్తలను సమీకరించి కాంగ్రెస్ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా నూతన కమిటీ పనిచేస్తుందని శ్రీధర్ గౌడ్ వెల్లడించారు. బాధ్యతలు పొందిన సభ్యులు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ విజయానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## యువత క్రీడల ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**– ఎస్ఐ ఆరిఫ్**

**– గుడ్డల రజనీకాంత్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొన్న డిచ్పల్లి ఎస్ఐ**





నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్): డిచ్పల్లి మండలం సుద్దులం గ్రామంలో నిర్వహిస్తున్న గుడ్డల రజనీకాంత్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన డిచ్పల్లి ఎస్సై ఆరిఫ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. టోర్నమెంట్లో పాల్గొన్న జట్లతో కలిసి మైదానంలో వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గుడ్డల రజనీకాంత్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని, క్రీడా రంగ అభివృద్ధికి గ్రామస్థులు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధర్మారం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**– గుర్తించిన వారు పోలీసులకు సమాచారం అందించాలి.**



నిజామాబాద్ రూరల్, జూన్ 13 (మనం న్యూస్): డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామ శివారులో రోడ్డుకు కొంత దూరంలో వ్యవసాయ పొలాల వద్ద గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానిక గ్రామస్తులు గమనించారు. వెంటనే స్పందించిన వారు అంబులెన్స్ సహాయంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు డిచ్పల్లి ఎస్ఐ ఆరిఫ్ తెలిపారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, అతడి గుర్తింపునకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే లేదా అతని గురించి ఏవైనా వివరాలు తెలిసినట్లయితే వెంటనే కింది నంబర్లకు సమాచారం అందించాలని డిచ్పల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.
సంప్రదించవలసిన నంబర్లు

ఎస్ఐ, డిచ్పల్లి : 8712659740

పోలీస్ స్టేషన్, డిచ్పల్లి 8712659852

సీఐ, డిచ్పల్లి 8712659851

మృతుడి గుర్తింపునకు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన శిక్షణ శిబిరం






బిచ్కుంద, జూన్ 13 (మనం న్యూస్): బిచ్కుంద మండల కేంద్రంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు కోసం ఏర్పాటు చేసిన అవగాహన మరియు శిక్షణ శిబిరంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు టిపిసిసి జనరల్ సెక్రెటరీ మరియు జుక్కల్ నియోజకవర్గ అబ్జర్వర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఏ లు కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఓటర్ల జాబితా కీలకమని పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నవీన్ పెట్టాం , ఏఎంసీ చైర్మన్లు కవిత ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సీమా సెట్కార్, బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షుడు నాగనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి, బిచ్కుంద మండల పట్టణ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, జుక్కల్ మండల్ పార్టీ అధ్యక్షుడు రమేష్ దేశాయ్, మద్నూర్ మండల అధ్యక్షుడు సాయిలు, కోడపగల్ మండల అధ్యక్షుడు శ్యామ్ పటేల్, నిజాంసాగర్ మండల అధ్యక్షుడు పండరి, డోంగ్లి మండల అధ్యక్షులు దేశాయ్, నౌషా నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏలు, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు



# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి మిత్రుల అండ

మెండోరా, జూన్ 13 (మనం న్యూస్) : మెండోరా మండల కేంద్రానికి చెందిన మర్రి విజయ, ప్రదీప్ దంపతుల ఏడేళ్ల కుమార్తె చిన్నతనం నుంచే అరుదైన బ్రెయిన్ ఫిట్స్ వ్యాధితో బాధపడుతోంది. ఈ వ్యాధి అత్యంత అరుదైనదిగా వైద్యులు పేర్కొన్నారు. చిన్నారి చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఇప్పటివరకు సుమారు రూ.15 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ, వైద్యం ఇంకా కొనసాగుతుండటంతో మరిన్ని నిధులు అవసరమవుతున్నాయి.

చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న విజయ క్లాస్మేట్స్, 2004-2005 పదవ తరగతి బ్యాచ్కు చెందిన శ్రీ సరస్వతి శిశుమందిర్, బైంసా పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. అందరూ కలిసి రూ.1,40,100 (ఒక్క లక్ష నలభై వేల ఒక్క వంద ) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మర్రి విజయ, ప్రదీప్ దంపతులు తమ కుమార్తె చికిత్సకు సహకరించిన మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా చికిత్స కోసం అధిక మొత్తంలో ఖర్చు అవసరమవుతుందని, దాతలు మరియు సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి తమ కుమార్తెకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తోటి మిత్రులు చూపిన ఈ ఉదారత, కష్టకాలంలో స్నేహబంధం ఎంత గొప్పదో చాటిందని స్థానికులు అభినందించారు. ఈ సహాయం మానవత్వానికి, స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# మహిళా సంఘాల భవనానికి భూమి పూజ

నిజామాబాద్, జూన్ 13 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్హెచ్జీ) భవనానికి శనివారం సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బుస్సాపురం సంధ్య రాజశేఖర్తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ., మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, స్వయం ఉపాధి శిక్షణలు, ఉపాధి కల్పన కార్యక్రమాల నిర్వహణకు ఎస్హెచ్జీ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఈపీఎం కిరణ్ కుమార్, సీసీ అడెల్లి రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకెట రవి, ఉప సర్పంచ్ కట్ట రాజ్ కుమార్,జిల్లా కిషన్ కేత్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వెంకట్ గణేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ్ యాదవ్, మండల్ ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షుడు ధర్పల్లి రాకేష్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

